
aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శనివారం
21-03-2026 సంపుటి : 01 సంచిక : 9 పేజీలు : 08 వెల : ₹5/-
ప్రజలతో...మహాప్రభ

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA. తెలంగాణ ANNUAL mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



2 లో

## ఫోన్ నంబర్ లేకుండానే చాటింగ్

- వాట్సాప్‌లో త్వరలో కొత్త సదుపాయం



## ప్రీమియం పెట్రోల్‌పై రూ.2 పెంపు

- బల్క్ డీజిల్‌పై రూ.22 అదనపు భారం
- యుద్ధం నేపథ్యంలో పెట్రో వాత మొదలు

2 లో

ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు

# రాష్ట్ర బడ్జెట్ ₹3,24,234 కోట్లు


1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా

| బడ్జెట్ (రూ. కోట్లలో) | రెవెన్యూ వ్యయం | మూలధన వ్యయం |
|---|---|---|
| 3,24,234 | 2,34,406 | 47,267 |

- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు
- మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,

ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు,
చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,
రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు

- ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
- బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
- మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
- ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు
- మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క








హైదరాబాద్, -మార్చి 20 మహాప్రభ
తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం,

-మిగతా 3 లో



## పిరికిపందలు.. మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటాం..!

- అమెరికా సహాయం లేకపోతే నాటో ఒక 'కాగితపు పులి'
- వందల బిలియన్ల ఖర్చు.. బదులుగా శూన్యం
- నాటోపై ట్రంప్ నిప్పులు:

న్యూఢీల్లీ -మార్చి 20 మహాప్రభ
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి నాటో సభ్య దేశాలపై మండిపడ్డారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో హర్మ్యూజ్ జలసంధిని తెరిచి ఉంచడానికి తమతో కలిసి రానందుకు నాటోను ఒకే వైపున్న వీధిగా అభివర్ణించిన ట్రంప్.. ఈసారి పిరికిపందలుగా పేర్కొన్నారు. శుక్రవారం తన సోషల్ మీడియా పోస్టుల్లో పిరికిపందలారా.. మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటాం అని నాటో దేశాలపై ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు.ఇజ్రాయేల్‌తో కలిసి ఇరాన్‌పై యుద్ధానికి దిగిన డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రపంచ దేశాల నుంచి మద్దతు కరువవుతోంది. అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని తెరిచి ఉంచడంలో నాటో దేశాల సాయం కోరిన అమెరికా అధ్యక్షుడికి చుక్కెదురైంది. ఇరాన్‌పై చేస్తున్న యుద్ధంలో తాము పాల్గొనబోమని ఆయా దేశాలు స్పష్టం చేశాయి. దాంతో, చిర్రెత్తుకొచ్చిన ట్రంప్ మాకు ఎవరి సాయం అక్కర్లేదు అని నాటో దేశాలకు తేల్చి చెప్పారు.
చమురు ధరలు పెరుగడంపై ఆందోళన

-మిగతా 3 లో

## ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే

# ముందుకు


### హరీస్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్ధం

- పదో తరగతి పరక్షలు లేకుండా 12 తరగతులు
- తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తులు
- కమిటీ అధ్యయనం తరవాత విస్తృతస్థాయిలో ప్రజాభిప్రాయం
- మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం
- రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పలకు చెల్లించాం
- కెసిఆర్‌ను గృహనిర్బంధం చేసిన కేటిఆర్, హరీష్ రావు
- హిల్టు టీడీఆర్ భూ బదలాయింపులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం
- డ్రగ్స్‌పై నోరుమెదపని బిజెపి, బిఆర్ఎస్ నేతలు
- మీడియతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ -మార్చి 20 మహాప్రభ
ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళు _న్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు.

-మిగతా 3 లో



## ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు

- బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం
- మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్
- పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది
- భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు

హైదరాబాద్ -మార్చి 20 మహాప్రభ
తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి విరిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.

-మిగతా 3 లో

## ఇంటి పని, వంట పని చేయకపోతే క్రూరత్వం కాదు..

- పెళ్లి చేసుకునేది పనులు చేయించుకోవడానికి కాదు, భాగస్వామి కోసం.
- భర్తలు కూడా వంట, ఇంటి పనుల్లో సాయపడాలి.
- భార్య ఇంటి పనుల విషయంలో సుప్రీంకోర్టు వ్యాఖ్య



న్యూఢీల్లీ -మార్చి 20 మహాప్రభ
భార్య ఇంటి పని, వంట పని చేయనంత మాత్రాన అది క్రూరత్వం కిందకు రాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అంతేకాదు ఒక మహిళను పెళ్లి చేసుకునేది పనులు చేయడం కోసం మాత్రమే కాదని అభిప్రాయపడింది. జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలోని సుప్రీం ధర్మాసనం ఈ కేసును విచారించి, తాజా వ్యాఖ్యలు చేసింది. తన భార్య ఇంటి పనులు చేయడం లేదని, తనను, కుటుంబ సభ్యుల్ని చూసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తోందని, ఈ నేపథ్యంలో ఆమె నుంచి విడాకులు కావాలని కోరుతూ ఒక వ్యక్తి ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు.కేసు వివరాలకు సంబంధించి.. ఒక జంట 2017లో పెళ్లి చేసుకున్నారు. వారికి ఎనిమిదేళ్ల కుమారుడు కూడా ఉన్నాడు.

-మిగతా 3 లో

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు




- అప్పలకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ
- బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

హైదరాబాద్,-మార్చి 20 మహాప్రభ
అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ

-మిగతా 3 లో

## జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

- 20లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం
- ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీ
- మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్లు
- ఉగాది ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు వెల్లడి



అమరావతి -మార్చి 20 మహాప్రభ
ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు.ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా

-మిగతా 3 లో



## అమెరికాకు షాకిచ్చిన శ్రీలంక..

- యుద్ధ విమానాలు దిగేందుకు అనుమతి నిరాకరణ
- తాము యుద్ధ సమయంలో తటస్థ వైఖరి అవలంభిస్తామని అమెరికాకు శ్రీలంక స్పష్టం

న్యూఢీల్లీ -మార్చి 20 మహాప్రభ
ఇరాన్‌తో యుద్ధం వేళ అమెరికాకు శ్రీలంక షాకిచ్చింది. తమ దేశానికి చెందిన రెండు యుద్ధ విమానాల్ని ల్యాండ్ చేసేందుకు అంగీకరించాలంటూ అమెరికా చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. తాము యుద్ధ సమయంలో తటస్థ వైఖరి అవలంభిస్తామని అమెరికాకు శ్రీలంక స్పష్టం చేసింది. ఈ మేరకు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే శుక్రవారం అక్కడి పార్లమెంట్‌లో దీనిపై ప్రకటన చేశారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన రెండు యుద్ధ విమానాలు ఆఫ్రికాలోని డిబౌటి పట్టణంలో ఉన్నాయి.ఈ విమానాలు ఒక్కో దాంట్లో ఎనిమిది యాంటీ షిప్ మిస్సైల్స్ ఉన్నాయి. ప్రస్తుతం ఇరాన్‌తో యుద్ధం జరుగుతున్న వేళ వాటిని వ్యూహాత్మకంగా వాడేందుకు శ్రీలంకకు తీసుకురావాలనుకుంది. ఇందుకోసం ఆయుధాలతో కూడిన ఈ విమానాల్ని శ్రీలంకలోని మట్టాలా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ చేస్తామని, ఇందుకు అనుమతించాలని అమెరికా కోరింది. ఈ నెల ప్రారంభంలో ఈ అంశంపై శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకేతో అమెరికాకు

-మిగతా 3 లో

# యుద్ధ ట్యాంక్ నడిపిన కిమ్ టీనేజ్ కుమార్తె..

**ప్యోంగ్యాంగ్ -మార్చి 20 మహాప్రభ**

ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ 13 ఏళ్ల కుమార్తె జూ యే యుద్ధ ట్యాంక్‌ను నడిపింది. ఈ ఘటనకు చెందిన ఫోటోలను ప్రభుత్వం మీడియా రిలీజ్ చేసింది. జూ యే ఆర్మీ ట్యాంక్‌ను డ్రైవ్ చేస్తుండగా.. ఆమె పక్కనే కిమ్ జాంగ్ కూర్చున్నారు. ఆ ట్యాంకర్‌పై మరికొంత మంది సైనిక అధికారులు కూడా ఉన్నారు. ఉత్తర కొరియా అధికారిక మీడియా కేసీఎన్ఏ ఆ ఫోటోలను రిలీజ్ చేసింది. టీనేజ్ అమ్మాయి జూ యే గత కొన్నాళ్ల నుంచి కిమ్ పక్కనే తరుచూ కనిపిస్తూ ఉన్నది. అయితే బహుశా ఆ అమ్మాయిని భవిష్యత్తు దేశాధినేతగా కిమ్ తీర్చిదిద్దుతున్నారేమో అన్న ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి.



తాజా రిలీజైన ఫోటోల్లో కిమ్ కుమార్తె డ్రైవర్ సీట్లు కూర్చున్నది. చాలా ఫోకస్ పెట్టి మరీ యుద్ధ ట్యాంక్‌ను నడిపింది. ఇటీవల ఫైరింగ్ రేంజ్‌లో రైఫిల్‌తో ఆ అమ్మాయి కనిపించిన విషయం తెలిసిందే. మరో చోట హ్యాండ్‌గన్‌తో షూటింగ్ చేస్తున్న పిక్స్ కూడా రిలీజ్ అయ్యాయి. అయితే ఇప్పటి వరకు ఆ అమ్మాయికి చెందిన పేరు కానీ, వయసు కానీ అధికారికంగా ప్రభుత్వం వెల్లడించలేదు. ఉత్తర కొరియా సైనిక దళంలోకి కొత్త యుద్ధ ట్యాంక్‌లు వచ్చాయి. గురువారం ఆ ట్యాంక్‌లను కిమ్ పరిశీలించారు. డ్రోన్లు, యాంటీ ట్యాంక్ మిస్సైళ్లను ఆ ట్యాంక్‌తో పేల్చవచ్చు. బాలిస్టిక్, న్యూక్లియర్ వెపన్స్‌ను ఆధునీకరించేందుకు ఇటీవల కిమ్ ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో కొత్త ట్యాంక్‌లను పరిశీలించారు.

# ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ..

### -ఇజ్రాయెల్ దాడిలో ఐఆర్‌జీసీ ప్రతినిధి అలీ మొహమ్మద్ మృతి

**న్యూఢిల్లీ, -మార్చి 20 మహాప్రభ**

టెర్రరిస్టులు అయిన అమెరికా, జియోనిస్టులు జరిపిన దాడిలో తమ జనరల్ నైని వీరమరణం పొందారని ఐఆర్‌జీసీ ప్రకటించింది. ఇప్పటికే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనితోపాటు సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజాని, చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దోల్ రహీమ్ మౌసావి, రక్షణ శాఖ మంత్రి అజీజ్ నసీర్జాదే వంటి ఇతర కీలక నేతలు కూడా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన సంగతి తెలిసిందే. మరోవైపు తాము



మాత్రం యుద్ధాన్ని ఆపేది లేదని ఇరాన్ ప్రకటించింది. శత్రువు అలసిపోయే వరకు తమ యుద్ధం కొనసాగుతుందని ఐఆర్‌జీసీ తెలిపింది. అమెరికాకు చేతనైతే యుద్ధనౌకల్ని పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మోహరించాలని గతంలో నైని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు సవాల్ విసిరాడు. తమ దగ్గర మిస్సైళ్లకు కొరత లేదని, యుద్ధం కొనసాగుతున్న సమయంలో కూడా తాము మిస్సైల్స్ తయారు చేశామని ఇటీవలే నైని అన్నాడు. అంతకుముందు అమెరికాకు చెందిన ఎఫ్-35 అనే యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చివేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇరాన్ విడుదల చేసింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు కొనసాగిస్తూ ఉంది.

# రూపాయికి 'డాలర్' షాక్

### ఒక్క రోజే 82 పైసలు క్షీణత
### చరిత్రలోనే ఆల్‌టైం కనిష్టం

**ముంబయి -మార్చి 20 మహాప్రభ**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ అధోపాతాళానికి పడిపోయింది. శుక్రవారం అమెరికన్ డాలర్‌తో పోల్చితే 82 పైసలు లేదా 1 శాతం క్షీణించి 93.71కి పడిపోయింది. ఇది భారత చరిత్రలోనే అత్యంత పేలవ, కనిష్ట స్థాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ముడి చమురు బ్యారెల్ 110 డాలర్లు దాటడం, ద్రవ్యోల్బణ భయాలతో ఇన్వెస్టర్లు డాలర్ వైపు మొగ్గు చూపడం



రూపీని బలహీనపర్చింది. రూపాయి విలువ 93 మార్కును దాటడం కేవలం ఒక సంఖ్య కాదని.. ఇది ప్రజల కొనుగోలు శక్తిని హరించనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ తన చమురు అవసరాల్లో 80 శాతం పైగా దిగుమతులపైనే ఆధారపడుతుండటంతో రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతి బిల్లు భారీగా పెరుగుతుంది. రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారతాయి. ఎగుమతుల కంటే దిగుమతుల విలువ పెరగడం వల్ల కరెంట్ అకౌంట్ (సిఏడి) అమాంతం పెరగడంతో దేశ విదేశీ మారక నిల్వలు కరిగిపోయి భారత ఆర్థిక స్థిరత్వానికి, అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకిగా మారనుంది.

# ఇరాన్‌కు ఇక ఆ సామర్థ్యం లేదు

**జెరుసలాం-మార్చి 20 మహాప్రభ**

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు యుద్ధం ప్రకటించి 20 రోజులు అవుతోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ మీడియాతో మాట్లాడారు. శుద్ధీకరించిన యురేనియంను తయారు చేసే సామర్థ్యం కానీ, బాలిస్టిక్ క్షిపణులను తయారు చేసే సామర్థ్యం కానీ ఇరాన్ ఇక లేదని ఆయన అన్నారు. యుద్ధం మొదలై 20 రోజులు అయ్యిందని, మీకో విషయం చెబుతున్నానని, యురేనియం శుద్ధీకరణ, బాలిస్టిక్ క్షిపణుల ఉత్పత్తిలో ఇరాన్‌కు ఇక ఆ సామర్థ్యం లేదన్నారు. ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు అకస్మిక దాడి చేసిన విషయం తెలిసిందే. ఇరాన్ సామర్థ్యాన్ని పూర్తిగా చిత్తు చేస్తున్నామని, ఆ సామర్థ్యం బూడిదయ్యే



వరకు ఆ పనిచేస్తామని నెతన్యాహూ హిబ్రూ భాషలో పేర్కొన్నారు. గతంలో కన్నా ఇప్పుడు ఇరాన్ చాలా బలహీనంగా తయారైందన్నారు. ప్రాంతీయంగా ఇప్పుడు ఇజ్రాయెల్ శక్తివంతమైందన్నారు. ఇజ్రాయెల్ ఇప్పుడు ప్రపంచ శక్తి అని కొందరంటున్నట్లు ఆయన చెప్పారు. అయితే నెతన్యహూ మాట్లాడిన కొన్ని గంటల్లోనే గురువారం ఇరాన్ తన క్షిపణి దాడిని కొనసాగించింది. ఇజ్రాయెల్ రాజధానిలో హెచ్చరిక సైరన్లు మోగాయి. ఇంగ్లీష్ భాషలోనూ నెతన్యహూ మాట్లాడుతూ.. గత జూన్‌లో చేపట్టిన ఆపరేషన్ రైజింగ్ లయన్‌తో ఇరాన్‌లోని క్షిపణులను ధ్వంసం చేశామని, అణ్వాయుధ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు చెప్పారు. అయితే క్షిపణులకు, న్యూక్లియర్ వెపన్స్‌కు అవసరమైన పరికరాలను తయారు చేసే కంపెనీలను ఇప్పుడు ధ్వంసం చేస్తున్నామని ఆయన అన్నారు. గతంలో చేయని రీతిలో ఇప్పుడు ఇరాన్ ఇండస్ట్రియల్ బేస్‌ను కూల్చుతున్నామన్నారు. అయతుల్లా ఖమేనీతో పాటు అనేక మంది ఇరానీ అగ్రనేతల్ని చంపిన తర్వాత.. ఇప్పుడు ఇరాన్‌కు ఎవరు నాయకత్వం వహిస్తున్నారో తెలియదన్నారు. అలీ ఖమేనీ వారసుడిగా ఎన్నికైన మొజ్తాబా ఖమేనీ ఇప్పుడు వరకు తన ముఖాన్ని చూపలేదన్నారు. త్వరలోనే ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్సలో మార్పు మొదలవుతుందన్నారు.

# పదవి నుంచి తప్పుకోనున్న తులసీ గబార్డ్!

**వాషింగ్టన్ -మార్చి 20 మహాప్రభ**

'జో కెంట్' తర్వాత ట్రంప్ యంత్రాంగం నుంచి మరో ముఖ్య వ్యక్తి తప్పుకోబోతున్నారు! యూఎస్ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ (డీఎన్ఐ) తులసీ గబార్డ్ తన పదవికి రాజీనామా చేయబోతున్నారని అమెరికన్ రైటిస్ట్ లారా లూమర్ 'ఎక్స్' వేదికగా ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు. తులసీ నిష్క్రమణ అనివార్యమని ఆమె సలహాదారుల్లో ఒకరు భావిస్తున్నట్టు ఆ పోస్ట్ పేర్కొన్నది. ఇటీవల అమెరికా కాంగ్రెస్ ముందు




హాజరైన తులసీ, ఎక్కడా కూడా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతుగా మాట్లాడలేదన్న పైగా నిర్ణయాల్ని ఆమె వ్యతిరేకించినట్టు లూమర్ చెప్పారు. తులసీ గబార్డ్ దగ్గరే కీలకమైన అధికారిగా పనిచేసిన 'జో కెంట్' రాజీనామా చేసి వెళ్లిపోగా, అతడి బాటలోనే ఆమె వెళ్లనున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో యుద్ధాన్ని వ్యతిరేకించిన 'జో కెంట్' రాజీనామా అమెరికా రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది.

# ప్రీమియం పెట్రోల్‌పై రూ.2 పెంపు

### బల్క్ డీజిల్‌పై రూ.22 అదనపు భారం
### యుద్ధం నేపథ్యంలో పెట్రో వాత మొదలు



**న్యూఢిల్లీ, -మార్చి 20 మహాప్రభ**

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో దేశంలో పెట్రో వాత మొదలైంది. దేశంలో శుక్రవారం ప్రీమియం లేదా హయ్యర్ గ్రేడ్ పెట్రోల్ ధర లీటరుకు రూ.2 చొప్పున పెరిగింది. అదే విధంగా పారిశ్రామిక వినియోగం కోసం కొనుగోలు చేసే బల్క్ డీజిల్ రేటు లీటరుకు దాదాపు రూ. 22 పెరిగింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచ చమురు ధరలు పెరగడంతో ఈ పెంపు ఏర్పడింది.అయితే సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు. ప్రీమియం 95-ఆక్టేన్ పెట్రోల్ ధర ఢిల్లీలో లీటరు రూ. 99.89 నుంచి రూ. 101.89కి పెరిగింది. అదే విధంగా బల్క్ లేదా ఇండస్ట్రియల్ డీజిల్ ధర ఢిల్లీలో లీటరు రూ.87.67 నుంచి రూ. 109.59కి చేరుకుంది. ఇరాన్ యుద్ధం తీవ్రస్థాయికి చేరుకోవడంతో గురువారం అంతర్జాతీయ ముడి చమురు ధర బ్యారెల్ 119 డాలర్లు ఉంది.

# ఫోన్ నంబర్ లేకుండానే చాటింగ్

### వాట్సాప్‌లో త్వరలో కొత్త సదుపాయం




**న్యూఢిల్లీ -మార్చి 20 మహాప్రభ**

వినియోగదారులకు మరింత గోప్యతనిచ్చే విధంగా మెటా సంస్థ వాట్సాప్‌ను తీర్చిదిద్దుతున్నది. తమ ఫోన్ నంబర్‌ను అవతలి వారికి తెలుపకుండానే వారితో చాటింగ్ చేసే సదుపాయాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ సదుపాయాన్ని మరో రెండు నెలల్లో అందుబాటులోకి తేనున్నట్టు ఓ ఆంగ్ల దినపత్రిక వెల్లడించింది. ప్రస్తుతం ఫోన్ నంబర్‌తో వాట్సాప్‌నకు లాగిన్ అవుతున్న వినియోగదారులకు ప్రత్యేకమైన యూజర్‌నేమ్ ఇస్తారు. దానితో అవతలి వారికి సందేశాలు పంపడంతోపాటు చాటింగ్ చేయవచ్చు, వాయిస్, వీడియో కాల్స్ కూడా చేయవచ్చని ఆ వార్తా కథనం పేర్కొన్నది. దీంతో వినియోగదారులకు మరింత గోప్యత లభిస్తుందని తెలిపింది.

# జొమాటో ఆర్డర్లు మరింత ప్రియం!

### ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచిన సంస్థ




**న్యూఢిల్లీ, -మార్చి 20 మహాప్రభ**

ప్రముఖ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ 'జొమాటో' వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్న ప్లాట్‌ఫామ్ ఫీజుల్ని పెంచింది. ప్రతి ఒక్క ఫుడ్ ఆర్డర్‌పై ప్రస్తుతం వసూలు చేస్తున్న రూ.12.50 ఫీజును రూ.14.90కు పెంచుతున్నట్టు 'జొమాటో' యాప్‌లో శుక్రవారం ఓ ప్రకటన విడుదలైంది. ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.2.40 మేరకు పెంచుతూ జొమాటో తీసుకున్న నిర్ణయం, దేశవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లపై ప్రభావం చూపనున్నది. వారి ఫుడ్ ఆర్డర్లు మరింత ఖరీదైనవిగా మారుతాయి. ప్రధాన పోటీదారు 'స్విగ్గీ' చాన్నాళ్లుగా రూ.14.99 ప్లాట్‌ఫామ్ ఫీజుగా వసూలు చేస్తున్నది.

## పిరికిపందలు.. మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటాం..!

మొదటి తరువాయి

వ్యక్తం చేస్తున్న ఈ దేశాలపై శుక్రవారం మరోసారి ట్రంప్ విరుచుకుపడ్డారు. చమురు, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని నాటో దేశాలు గగ్గోలు పెడుతున్నాయి. కానీ, హర్మూజ్ జల సంధిని తెరచి ఉంచేందుకు మాత్రం మాతో కలిసి రావడం లేదు. అమెరికా లేకుండా నాటో సంస్థ కాగితంపై మాత్రమే పులి' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. జపాన్ సహా కొన్ని యూరోపియన్ దేశాలు మాత్రం హర్మూజ్ జలసంధిని సంరక్షించేందుకు ముందుకొచ్చాయి. 'నాటోలోని కొన్ని దేశాల రక్షణ కోసం అమెరికా ఏటా కొన్ని వందల కొద్ది బిలియన్ డాలర్లను ఖర్చు చేస్తోంది. కానీ, బదులుగా అమెరికాకు ఈ దేశాలు ఏమీ చేయడం లేదు. ఇరాన్ సైన్యాన్ని అమెరికా నాశనం చేసింది. ఆ దేశ నావికా దళం, వాయుసేన, నాయకత్వాన్ని దెబ్బతీశాం. ఇప్పటివరకూ ప్రపంచంలోనే అమెరికా శక్తివంతమైన దేశం. మాతో కలిసి వచ్చేందుకు నిరాకరిస్తున్న నాటో దేశాలు చాలా తెలివితక్కువ పొరపాటు చేస్తున్నాయి. ఒకవేళ ఈ దేశాలు అంగీకరించినా ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకునేందుకు, కీలకమైన జల రవాణాను ఏర్పరచుకునేందుకు మేము అనుమతించే వాళ్లం కాదు' అని ట్రంప్ వెల్లడించారు. ఇప్పటికే ఇరాన్‌పై దాడుల్లో అమెరికా సైన్యం విజయవంతమైందని, తమకు నాటో దేశాల సాయం అవసరం లేదని ట్రంప్ తేల్చి చెప్పారు. అంతేకాదు తమకు జపాన్, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా సైతం సాయం చేయనక్కర్లేదని ఆయన పేర్కొన్నారు.

### ఇంటి పని, వంట పని

## చేయకపోతే క్రూరత్వం కాదు..

మొదటి తరువాయి

పెళ్లైన వారం తర్వాత నుంచి భార్య ప్రవర్తనలో మార్పు వచ్చిందని భర్త ఆరోపించాడు. తనను సరిగ్గా చూసుకోవడం లేదని, వంట చేయడం లేదని ఆరోపించాడు. అలాగే, తన తల్లిదండ్రుల్ని కూడా అసభ్య పదజాలంతో తిడుతోందన్నాడు. తనకు కొడుకు పుట్టినా, నామకరణానికి కూడా తనను, కుటుంబ సభ్యుల్ని ఆహ్వానించలేదని కోర్టుకు తెలిపాడు. అందువల్ల ఆమె నుంచి విడాకులు కావాలని కోరాడు. దీనిపై భార్య స్పందించింది. తను ప్రెగ్నెన్సీ సమయంలో భర్త, అత్తవారింటి అనుమతితోనే డెలివరీకి పుట్టింటికి వెళ్లానని, నామకరణానికి పిలిచినా వాళ్లు రాలేదని తెలిపింది. నగలు, డబ్బు కావాలని డిమాండ్ చేసినట్లు తెలిపింది. ఇరువురి వాదనలు విన్న ఫ్యామిలీ కోర్టు మధ్యవర్తిత్వానికి ఆదేశించింది. ఇరువురికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. దీంతో భర్త విజ్ఞప్తి మేరకు ఇరువురికి ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. కానీ, ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన విడాకుల్ని సవాలు చేస్తూ భార్య హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన హైకోర్టు.. ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన విడాకులపై స్టే విధించింది. దీంతో భర్త హైకోర్టు ఆదేశాల్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంలో వాదనలు జరిగాయి. తను పెళ్లి చేసుకుంది పని మనిషిని కాదని, జీవిత భాగస్వామిని అనే విషయం గుర్తు పెట్టుకోవాలని భర్తకు సూచించింది. భార్య ఇంటి పనులు చేయనంత మాత్రాన క్రూరత్వంగా భావించలేమని తెలిపింది. అంతేకాదు.. ఇది పాత కాలం కాదని, కొత్త తరం అని, అందువల్ల భర్తలు కూడా వంట చేయడం, బట్టలు ఉతకడంలో సాయపడాలని సూచించింది. తదుపరి విచారణ సందర్భంగా ఇరువురూ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది.

## అమెరికాకు షాకిచ్చిన శ్రీలంక..

మొదటి తరువాయి

చెందిన సౌత్, సెంట్రల్ ఆసియా ప్రతినిధి సెర్గియో గోర్ చర్చలు జరిపారు. ఈ నెల 4న శ్రీలంకలో విమానాల్ని ల్యాండ్ చేసేందుకు అనుమతించాలని కోరారు. కానీ, దీనికి అధ్యక్షుడు దిస్స నాయకే నో చెప్పారు. తాము ఈ యుద్ధ సమయంలో తటస్థంగానే ఉండదలిచామని దిస్సనాయకే తెలిపారు. మిడిల్ ఈస్ట్ యుద్ధం సమయంలో ఎంత ఒత్తిడి ఎదురైనా తటస్థంగానే ఉన్నామని, ఈ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. అమెరికాతో చర్చల సందర్భంగా సముద్ర మార్గాల రక్షణ, పోర్టుల భద్రత, వ్యాపార, వాణిజ్య రంగాల్లో సహకారం వంటి అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు దిస్సనాయకె తెలిపారు. ఇక, ఈ విమానాలు ల్యాండ్ అవ్వాల్సిన మార్చి 4న ఇరాన్ యుద్ధ నౌకపై అమెరికన్ టోర్పిడోడ్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 84 మంది మరణించారు. 32 మందిని శ్రీలంక నేవీ రక్షించింది. ఈ ఘటన శ్రీలంక సముద్ర జలాల సరిహద్దులోనే జరిగింది. మరోవైపు ఇరాన్ యుద్ధం ప్రభావం శ్రీలంకపై కూడా పడింది. ముఖ్యంగా చమురుకు ఇబ్బందులు పడుతోంది. అందుకే అక్కడ వారానికి 4 రోజులే పనిదినాలుగా ప్రకటించింది. ఇప్పటివరకు శ్రీలంకలో ఐదు రోజులే పని దినాలుగా ఉండేవి. శని, ఆదివారాల్లో సెలవులుండేవి. కానీ, ఇప్పుడు బుధవారం కూడా సెలవు దినంగా ప్రకటించింది.

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

మొదటి తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు. మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

మొదటి తరువాయి

ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు. జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను' అని అందులో పేర్కొన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పంచాగశ్రవణం చేశారు.

# రాష్ట్ర బడ్జెట్ రూ.3,24,234 కోట్లు

మొదటి తరువాయి

విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తరిగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ డమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా



నిధులు కేటాయించారు. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మీ పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్-2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే ముందుకు

మొదటి తరువాయి

ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదన్నారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు చెబితే చేయాలని లేదన్నారు. అందుకే వారు అక్కడ ఉన్నారు..మేము ఇక్కడ ఉన్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ.3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిందని చెప్పుకొచ్చారు. మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం. రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు చెల్లించాం. మేం తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉంది. జీఎస్టీ వసూళ్లు గడిచిన 2 నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయి' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకపోయినా రూ.44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చామన్నారు. హిల్టు టీడీఆర్ భూ బదలాయింపుల పై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇండస్ట్రీకు చెందిన మొత్తం భూములు అమ్మినా లక్ష కోట్ల రూపాయలు రావని ముఖ్యమంత్రి తెలిపారు. హిల్టులో ఐదు లక్షల కోట్ల రూపాయల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశామని పేర్కొన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి తాము వ్యతిరేకమన్నారు. మూసీ విషయంలో ఆగేది లేదన్నారు. నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలో ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లానో లెక్కపెట్టిన వాళ్లు తాను ఎన్ని నిధులు తెచ్చానో కూడా లెక్కపెట్టాలని హితవు పలికారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడేనని.. ప్రస్తుతం ఆయనా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని అన్నారు. గాంధీ విగ్రహం పెట్టొద్దని అనడం సరికాదని, గాంధీ దేశానికి ఆదర్శపురుషుడని అన్నారు. డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలను తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని నిలదీశారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని అన్నారు. తనను సీఎంగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూసుకుంటారన్నారు. ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వానిది.. తమది కాదని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై కమిటీ అధ్యయనం చేస్తోందన్నారు. మార్పులపై కమిటీ నివేదికే ఫైనల్ కాదన్నారు. జాతీయస్థాయి అధ్యయనం తర్వాత మార్పులు తీసుకురాబోతున్నట్లు చెప్పారు.

# ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు

మొదటి తరువాయి

2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడుసార్లు రైతుబంధు ఎగొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్ల వసూళ్ల చేస్తున్నారని ఆరోపించారు.

## సంపాదకీయం

# అభిశంసనతో సాధించేదేమిటి ?



సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్‌ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్ధతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టు కునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూరిమద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం తెనాలి శాతం మాత్రమేనా

– ఏబీవీపీ



**దుబ్బాక – మార్చ్ 20 (మహాప్రభ )**
మొత్తం బడ్జెట్లో కనీసం 10% శాతం కూడా విద్యారంగానికి కేటాయించకుండా విద్యారంగాన్ని విస్మరించే బడ్జెట్ ఇది ఏబీవీపీ దుబ్బాక నగర కార్యదర్శి శేర్ల జేస్వంత్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ దుబ్బాక నగర కార్యదర్శి శేర్ల జేశ్వంత్ మాట్లాడుతూ ఈరోజు ప్రవేశపెట్టిన 2026 – 27 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 324, 234, కోట్లలో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26, 674 కోట్లు మాత్రమే అంటే 8.2% శాతం మాత్రమే కేటాయించి విద్యారంగాన్ని విద్యావ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయడానికి ఏర్పాటు చేసిన బడ్జెట్ స్పష్టంగా కనబడుతోంది అని మండిపడ్డారు శ్రీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలానే ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా నీచపు ఆలోచనలను చేస్తే విద్యార్థులంతా ఏకమై నీ ప్రభుత్వాన్ని అర్ధాంతరంగా కత్తి దించుతారన్న విషయాన్ని మర్చిపోకూడదు అని అన్నారు రాష్ట్ర బడ్జెట్ సవరణలో విద్యారంగానికి 15% నిధులు కేటాయించి విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరం ఉపాధ్యక్షులు రాజశేఖర్ నగర సంయుక్త కార్యదర్శులు కుమార్, అఖిల్ నగర షేక్ కన్వీనర్ నీరజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కోటాలో " షాదుల్లా " కు కో

# ఆప్షన్ మెంబెర్ గా ఇవ్వాలి!

**-తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తి**
**-నాటినుండి నేటి వరకు పదవులు ఆశించలేదు**
**- కో ఆప్షన్ మెంబెర్ గా తనకు అవకాశం ఇవ్వాలి**
**- మైనార్టీ నేత షాదుల్**









**దుబ్బాక -మార్చి 20 మహాప్రభ**
తెలంగాణ ఉద్యమంలో మైనార్టీ యువ నేతగా కీలకంగా పనిచేసిన చెల్లాపూర్ వార్డుకు చెందిన మహమ్మద్ షాదుల్లా ప్రస్తుతం దుబ్బాక మున్సిపల్ యూత్ అధ్యక్షునిగా పనిచేస్తున్న తనకు మైనార్టీ కోటాలో మున్సిపల్ కోఆప్షన్ మెంబర్గా నియమించాలని కోరుతున్నారు. ఉద్యమ సమయంలో అనేక కేసులకు లాంటి దెబ్బలకు భయపడకుండా, పనిచేసిన తనకు కో ఆప్షన్ మెంబర్గా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ తో, దివంగత మాజీ ఎమ్మెల్యే రామలింగారెడ్డి తో కలిసి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఆరడుగుల బుల్లెట్ తన్నీరు హరీష్ రావుతో, ప్రస్తుతం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా ఎన్ని పనులు ఉన్న ఉద్యమంలో కీలకంగా పని చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం నుండి కీలకంగా పనిచేసిన తనకు మైనార్టీ కోటాలో కోఆప్షన్ మెంబర్గా నియమించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరుతున్నారు. నాటి నుంచి నేటి వరకు ఎలాంటి పదవిని కూడా ఆశించలేదని ఆయన తెలిపారు. ప్రస్తుత కోఆప్షన్ మెంబర్ ఎన్నిక విషయంలో ఉద్యమంలో కీలకంగా పని చేసిన తనను గుర్తించి కోఆప్షన్ మెంబర్గా నియమించాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాదులో కోట గల్లీలో కోటి తలంబ్రాలు దీక్ష

**-కోట గల్లి నుండి భద్రాచలానికి**
**ప్రతి సంవత్సరం తలంబ్రాలు**
**-రామకోటి రామరాజు**
**ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల కార్యక్రమం**



**దుబ్బాక -మార్చి 20 మహాప్రభ**
బద్వేల్ లోని రామకోటి రామరాజు భద్రాచల కళ్యాణానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాలు దీక్ష నిజామాబాద్ కోట గల్లీలో జై హనుమాన్ మందిరంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలకు పూజ జరిపి మూడు గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఒలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేసి కోలాటాల నృత్యాన్ని ప్రదర్శించారు. 4వసారి కళ్యాణానికి 3క్వింటల్లా గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తున్నామని రామకోటి రామరాజు తెలిపారు. మేము ఒలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం భక్తులు ఆనందాన్ని వెళ్ళబుచ్చారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో జుమాతుల్ విదా

**ఆమనగల్లు, మార్చి 20 మహాప్రభ**



రంజాన్ మాసం జుమాతుల్విదా (చివరి శుక్రవారం) నమాజును పట్టణ కేంద్రంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేశారు. మసీదుల్లో ముస్లింలు జమ్మతులివిదా ప్రత్యేక నమాజు చేశారు. మజీదుల్లో ఇమామ్ లు నమాజు చేయించడంతో పాటు దువా చేశారు. పేదలను ఆదుకోవాలని, వారి కష్ట, సుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో గడపాలని దైవాన్ని ప్రార్థించారు. పట్టణ కేంద్రంలోని జామియా మసీదు, మహమ్మదీయ మసీదు, హమాదే హీలాల్ మజీదుల్లో జరిగిన సామూహిక శుక్రవారం ప్రార్థనల్లో ముస్లింలు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవి రామాయంపేటకు కైవసం



**రామాయంపేట మార్చి 20 మహాప్రభ**
కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రామాయంపేట మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరిని నియామకం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అన్ని రంగాల్లో ముందు నిలబెట్టినందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ల కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీని మరింత ప్రతిష్ట చేయడానికి కృషి చేస్తానని దేమే యాదగిరి తెలిపారు.

## తెలంగాణలో రైతు భరోసా నిధులు విడుదల
# చేయనున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఈనెల 22వ తారీకు ఆదివారం రోజున రైతు భరోసా నిధుల విడుదల మరియు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేయనున్న ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి
- రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



**దుబ్బాక -మార్చి 20 మహాప్రభ**
సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా కోటి 50 లక్షల మంది రైతులకు ఎకరానికి 6000 చొప్పున మొత్తం సుమారు 9,000 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయనున్నారని తెలిపారు.ఐదీ ద్వారా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది మార్చ్ 22, 2026 ఆదివారం రోజున రైతు భరోసా నిధులు విడుదల ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో తొలి విడత నిధులు విడుదల చేస్తారు అని మరియు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. ఈసారి ఒక పెద్ద మార్పు చేశారు సుమారు 70 లక్షల రైతులకు ఒకేసారి మొదటి విడత డబ్బులు జమ చేస్తారు ప్రతి అర్హుడైన రైతుకు కనీసం 1 ఎకరానికి సాయం మొదటి విడతలోనే రైతు భరోసా
అదుతుంది

**విడుదల వివరాలు**
1వ విడత మార్చ్ 22 నాడు
2 వ విడత సుమారు 20 రోజులలో
3 వ విడత ఏప్రిల్ చివర్లో రైతు భరోసా నిధులు విడుదల పూర్తి అవుతుంది అని తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో ఈనెల 22 తారీకు ఆదివారం రోజున రైతు భరోసానిధుల విడుదల మరియు ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి గారు విచ్చేస్తున్న సందర్భంగా రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు పెంటం స్వామికి మాతృవియోగం



**దుబ్బాక - మార్చ్ 20 (మహాప్రభ )**
దుబ్బాక పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, విష సర్పాలు కరిస్తే ఉచితంగా మంత్రం వేసి ఎన్నో ప్రాణాలను కాపాడిన పెంటశీ స్వామి శుక్రవారం మాతృవియోగం పొందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లి మరణించడం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం అంతక్రియలను నిర్వహించారు. పెంట మల్లవ్వ మృతి బాధాకరమని పలువురన్నారు. ఆమె మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## హిందూ స్మశాన వాటికలో
# చెత్త డంపింగ్ నిలిపేయాలి

-సీఎం గారిని కలిసిన
ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి



**అల్వాల్ మార్చి 20( మహాప్రభ ):**
మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో చెత్త డంపింగ్‌కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు చేస్తున్న నిరసనను రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి స్థానిక శాసన సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రిని కలిసి డంపింగ్ యార్డ్ ని హిందూ శ్మశానం నుండి మరో చోటికి తరలించడం కోసం జిల్లా యంత్రాంగం మరియు మున్సిపల్ అధికారులను పలుమార్లు ప్రత్యామ్నాయ స్థలాల కోసం కోరినప్పటికీ, అలాగే హైకోర్టు మరియు జాతీయ మానవ హక్కుల కమిషన్ నుండి ఆదేశాలు వచ్చినప్పటికీ, ఇప్పటివరకు సమస్యకు సరైన పరిష్కారం లభించలేదని ఎమ్మెల్యే తానే స్వయంగా, జేఏసి నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పలు స్థలాలని పరిశీలించి, డైరీ ఫార్మ్ రోడ్ వద్ద మిలిటరీకి చెందిన ఖాళీ స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఆ స్థలాన్ని డంపింగ్ కోసం కేంద్ర ప్రభుత్వంతో బదలాయింపు చేసుకొని, ప్రస్తుతం స్మశాన వాటికలో జరుగుతున్న డంపింగ్‌ను పూర్తిగా నిలిపివేసి, కాలనీల ప్రజలను రక్షించాలని ముఖ్యమంత్రిని కోరినట్టు తెలిపారు. మచ్చ బొల్లారం ప్రజలను డంపింగ్ సమస్య నుండి విముక్తి కల్పించేందుకు అన్ని విధాల తనవంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మచ్చ బొల్లారం జేఏసి నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్యేకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విజిలెన్స్ కమిటీ సభ్యురాలుగా యేకుల అనిత సురేష్ నియామకం,



**దేవరకొండ మార్చి 20 మహాప్రభ**
నల్గొండ జిల్లా ఎస్సీ, ఎస్టి అత్యాచారాలు నిరోధక చట్టం ఆ మాలును పర్యవేక్షించే జిల్లా స్థాయి నిఘ " పర్యవేక్షణ కమిటీ ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పునర్వస్తీకరించారు, కొండ మల్లేపల్లి కి చెందిన యేకుల అనిత సురేష్, నాన్ అఫీషియల్ సభ్యురాలుగా నియమితులయ్యారు, జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, ఎస్సీ ప్రజా ప్రతినిధులు, సభ్యులుగా ఉండే ఈ కమిటీ ఎస్సీ, ఎస్టీలపై జరిగే ఆకృత్యాలను అరికట్టడం కేసుల విచారణను, వేగవంతం చేయడం బాధితులకు పునరావాసం కల్పించడం వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది, తన నియమాకంపై స్పందిస్తూ అనిత సురేష్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, క్షేత్రస్థాయిలో భూమి సమస్యలు, సామాజిక వివక్ష ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, సమస్యలున్నవారు ధైర్యంగా కమిటీ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు, దేవరకొండ ప్రాంత వ్యక్తికి ఈ గౌరవం దక్కడం స్థానిక దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి

# స్కామ్ లో తప్ప
# స్కీములపై శ్రద్ధ లేని ప్రభుత్వం!

-మూడో బడ్జెట్ బోగసే....?
- బట్టి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కూర్చుని పెట్టుకుని రాజకీయం
-మంత్రి కూతురే వ్యతిరేకించింది
-రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు







**దుబ్బాక - మార్చి 20 మహాప్రభ**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బోగస్ అని, హైదరాబాద్ ను మూడు ముక్కలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని, క్యాబినెట్లో మంత్రి కుమార్తె చెప్పిందని రాష్ట్ర మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలపై ఇంతవరకు సిద్ధ శుద్ధి లేదని, ఇందిరమ్మ పేరు చెప్పుకొని ప్రస్తుత ప్రభుత్వం కాలం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు, మైనార్టీలకు మండి చూపించిన ఏకైక ప్రభుత్వమని చేశారు. ప్రస్తుత శుభ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కూర్చుని పెట్టుకుని కాలం గడుపుతున్నారు అన్నారు. జుట్టు విషయాన్ని ఓ మంత్రి కూతురు క్యాబినెట్లో ప్రశ్నించిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముదిరాజులకు బిసి ఏలో చేర్చాలని ఆయన తెలిపారు. ఓటు వేసిన వారికి వెన్నుపోటు పొడిచే నీచ రాజకీయం రేవంత్ రెడ్డి కి ఉందన్నారు. టెండర్లపై ఉన్న ప్రేమ ప్రజా సమస్యలపై లేదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికే 3. 50 కోట్ల అప్పులు చేసిందని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం. కె. ఆర్. లో సంప్రదాయ ఉగాది వేడుకలు



**దేవరకొండ మార్చి 20 మహాప్రభ**
మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అటానమస్ ) దేవరకొండలో శ్రీ పరభావ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి మాట్లాడుతూ... ఉగాది పచ్చడి లాగా మన జీవితం కూడా అనేక ఆటుపోట్లతో సుఖదుఃఖాలతో ఉంటుందని వాటన్నిటిని సమపాలల్లో సమన్వయించుకొని ముందుకు సాగిపోతూ అనుకున్న లక్ష్యాలని సాధించాలని విద్యార్థులకు సూచించారు, అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన ఉగాది పచ్చడిని సిబ్బందికి, విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ లింగయ్య, సి ఓ ఈ జి లింగారెడ్డి, తెలుగు అధ్యాపకులు ఏ. శ్రీను తదితర అధ్యాపకులు, విద్యార్థి ని, విద్యార్థులు పాల్గొని ఒకరికి ఒకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## నూతన గృహప్రవేశ వేడుకల్లో కౌన్సిలర్లు



**ఆమనగల్లు,మార్చి 20 మహాప్రభ**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శంకర్ నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం ప్రముఖ సంఘ సేవకులు , 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, అనిత శ్రీనివాస్ రెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్: బిజెపి




**దేవరకొండ మార్చి 20 మహాప్రభ**


భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రూరల్ మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నెరవేర్చలేని రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని వాటిలో ఏ ఒక్క హామీ నేటికి పూర్తిగా అమలు కాలేదని పేర్కొన్నారు, యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్యం, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణం పథకం రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం అమలు కాలేదని తెలిపారు, ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలకు తీవ్ర నిరాశ ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టబడుల కోసం అప్పులపై ఆధారపడిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నల్లగొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి నాయక్, జల్ద భాస్కర్, రెడ్డి శంకర్, శంకర్ నాయక్, సిద్దు, జయరాం, సముద్రాల సహదేవ్, మూసిని వెంకటేశ్వర్లు, అవ్వారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వీధి కుక్కల దాడిలో 16 మందికి గాయాలు....!

### -మొద్దు నిద్రలో అధికారులు







**దుబ్బాక – మార్చ్ 20 (మహాప్రభ )**

దుబ్బాక మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల దాడిలో 16 మందికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. విచ్చలవిడిగా విహారం చేస్తూ చిన్నపిల్లలపై, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. కానీ మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర లో వస్తున్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మున్సిపల్ అధికారులు పేదల ప్రాణాలు పోయేదాకా పట్టించుకోవడం లేదు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 16 మందిపై వీధి కుక్కలు దాడి చేయడంతో అనారోగ్యానికి బాధితులు గురయ్యారు, ఇప్పటికైనా అధికారులు, మొద్దు నిద్రను వీడి ఇటీవల ఏర్పడిన పాలకవర్గం పట్టించుకోని వీధి కుక్కల బారిన పడకుండా ప్రజలను, చిన్నారులను కాపాడాలని పలువురు కోరుతున్నారు. అధికారమే లక్ష్యంగా పనిచేస్తే సరైంది కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పవిత్రమైన మాసం" రంజాన్"

### ముస్లిం సోదర సోదరీమణులకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక -మార్చి 20 మహాప్రభ**

అతి పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......! రంజాన్ మాసం పవిత్రత, నియమ నిశిష్టాలు, దాన ధర్మాల ప్రతికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనసును, ఆలోచనలను పవిత్రం చేసుకు నే ఈ పవిత్ర మాసం ప్రతి ఒక్కరికి ఆత్మశుద్ధి, సహనం, సేవ భావం నేర్పుతుందని అన్నారు. సమాజంలో శాంతి, సౌహార్ధం, సోదర భావం పెంపొందించే ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యంగా జీవించడం మన సంస్కృతి గొప్పతనమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదర సోదరీమణుల ప్రార్థనలు సమాజానికి శాంతి శ్రేయస్సు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పవిత్ర మాసంలో అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, దానధర్మాలు చేయడం ద్వారా మానవత్వం మరింత బలపడుతుందని తెలిపారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండగ ప్రతి ఇంట ఆనందం సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.

# దేవరకొండ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు,

### - బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ మార్చి 20 మహాప్రభ**

రంజాన్ పండగ ను పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గం లోని ముస్లిం సోదర సోదరీమణులకు బి ఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ శుభాకాంక్షలు తెలిపారు, నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి, ప్రేమ, దయ, సౌభాతృత్వం గుణాలను పంచుతుందని, తెలంగాణలో గంగ జమున తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన తెలిపారు, నియోజకవర్గ ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు, మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపాయని, అవన్నీ ప్రస్తుతం గుణాత్మక ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు, బి ఆర్ ఎస్ సర్కార్ మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ సర్కార్ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని తెలిపారు

# బాధితులకు అండగా ఉంటాం: చెరుకు శ్రీనివాస్ రెడ్డి





### మిరుదొడ్డి మండలంలో పర్యటించిన దుబ్బాక కాంగ్రెస్ ఇన్చార్జి

**దుబ్బాక – మార్చి 20 మహాప్రభ**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పరిధిలోని ఇటీవల మరణించిన పలువురు వ్యక్తుల కుటుంబాలను శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మిరుదొడ్డిలో ఇటీవల కారు ప్రమాదంలో చెన్నై శేఖర్ గౌడ్ వారి కుమారుడు నితిన్ గౌడ్ మరణించిన కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. పిట్ల రామ్ చరణ్ మరణించడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి హార్దిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పిస్తూ, పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబాలకు అండగా ఉంటుందని శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండలం సీనియర్ నాయకులు నర్రా రాజిరెడ్డి, లక్ష్మీ నగర్ సర్పంచ్ స్వప్న రాజు, లింగుపల్లి సర్పంచ్ రమేష్, చీూఖ× మండల అధ్యక్షులు మహేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శిరీష మహేందర్ రెడ్డి, లక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ కనకరెడ్డి, అల్వాల మాజీ సర్పంచ్ ఎలగంటి కిష్టయ్య, లింగుపల్లి భాస్కర్, సత్యనారాయణ, అల్వాల్ రాజు, రామకృష్ణ, కుమార్, జీపు కిష్టయ్య, మిరుదొడ్డి గ్రామ అధ్యక్షుడు సుదర్శన్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### -మెదక్ మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి



**రామాయంపేట మార్చి 20 మహాప్రభ**

పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు నియోజకవర్గ ప్రజలకు మెదక్ మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర మాసం మనుషుల మధ్య స్వభావం సహనం సెహభావం. దాతృత్యం వంటి గొప్ప విలువలను పెంపొందించే పవిత్ర కాలమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మనియంత్రణ పెంపొందించడమే కాకుండా సమాజంలో సమన్వత భావాలను బలపరుస్తాయని అన్నారు పేదవారికి సాయం చేయడం పరస్పరం ప్రేమాభిమానాలు పంచుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆయన ఆకాంక్షించారు ఈ పవిత్ర పండుగ ప్రతి ఇంటిలో ఆనందం ఆరోగ్యం. శాంతి నింపాలని ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని మెదక్ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రార్థించారు రాష్ట్ర ప్రజలందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు.

## నార్సింగ్‌లో మైనార్టీ సోదరులకు 'రంజాన్ తోఫా' పంపిణీ



**దుబ్బాక – మార్చి 20 మహాప్రభ**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నార్సింగ్ పట్టణ కేంద్ర పరిధిలోని మైనార్టీ సోదరులకు తెలంగాణ ప్రభుత్వ రంజాన్ తోఫా కానుకలను మజీద్ చైర్మన్ మరియు చెరుకు శ్రీనివాసరెడ్డి నేడు పంపిణీ చేశారు నార్సింగ్ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నాయి కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మైనార్టీ సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండగను మా మైనార్టీ సోదరులందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు తదానంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రజల కష్టసుఖాల్లో ఉంటూ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని మత పెద్దలు మైనార్టీ సోదరులు పేర్కొన్నారు ఈ పంపిణీ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు స్థానిక పెద్దలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అందరికీ ముందస్తుగా రంజాన్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.

# బిజినెస్

## లాభాల్లో భారత స్టాక్ మార్కెట్లు..
## 326 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్



భారతీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాలబాట పట్టాయి. గురువారం భారీ నష్టాలతో ముగిసిన మార్కెట్, శుక్రవారం మాత్రం లాభాలతో ముగిసింది. మధ్యాహ్నం 3.30 గంటలకు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 325.72 పాయింట్ల లాభంతో 74,532.96 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 కూడా 112.35 పాయింట్లు పెరిగి, 23,114.50 వద్ద ముగిసింది. ఉదయం ట్రేడింగ్ 74,800 పాయింట్ల వద్ద సానుకూలంగానే ప్రారంభమైంది. ఒక దశలో 600 పాయింట్ల లాభాలు పొందింది. నిఫ్టీ కూడా 23,200 పాయింట్ల వద్ద ప్రారంభమై ఒక దశలో 200 పాయింట్లు పెరిగింది. ముందుగా మంచి లాభాలతో ట్రేడింగ్ మొదలైనప్పటికీ, చివర్లో అమ్మకాల ఒత్తిడి మూలంగా స్వల్ప లాభాలకే పరిమితమవ్వాల్సి వచ్చింది. శుక్రవారం జరిగిన ట్రేడింగ్‌లో అనేక సంస్థలు లాభాలబాట పట్టగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మాత్రం భారీగా నష్టపోయింది. 2.29 శాతం నష్టాలు చవిచూసింది. అలాగే భారత్ ఎలక్ట్రానిక్స్ 1 శాతం, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ 0.57 శాతం, ఇండిగో లిమిటెడ్ 0.25 శాతం, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ 0.16 శాతం నష్టపోయాయి. టెక్ మహీంద్రా లిమిటెడ్ 3.01 శాతం, ఇన్ఫోసిస్ 2.90 శాతం, టాటా స్టీల్ లిమిటెడ్ 2.81 శాతం, ట్రెంట్ 2.60 శాతం, టైటాన్ కంపెనీ 1.93 శాతం లాభాలు పొందాయి. అంతర్జాతీయంగా మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 110 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4665 డాలర్లకు చేరింది. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ మరింత క్షీణించింది. 86 పైసలు తగ్గి 93.75 వద్ద కొనసాగుతోంది.

## బంగారం, వెండి
# ధరల్లో భారీ మార్పులు..



సాధారణంగా యుద్ధం వస్తే బంగారం ధరలు పెరుగుతాయి. కానీ ఈసారి మాత్రం సీన్ రివర్స్ అయింది. గత రెండ్రోజులు బంగారం, వెండి ధరలు పడిపోయాయి. కారణాలు ఏంటనేది పక్కనబెడితే, ఇది సామాన్యుడికి బిగ్ రిలీఫ్ అనుకున్నారు అందరూ. కానీ అంతలోనే ఎవరూ ఊహించని విధంగా మళ్లీ బంగారం ధరలు పుంజుకన్నాయి. శుక్రవారం కేవలం 4 గంటల్లోనే తులం బంగారంపై రూ. 650 పెరిగింది. ఇక సిల్వర్ మాత్రం కేజీ రూ.100 తగ్గి స్వల్ప ఊరటనిచ్చింది. ఈ భారీ హెచ్చుతగ్గుల తర్వాత హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర ప్రస్తుతం రూ.1,50,930గా ఉండగా ఉదయం 6 గంటలకు ఈ ధర రూ.1,50,270, వద్ద స్థిరపడింది. అంటే జస్ట్ 4 గంటల్లోనే తులం బంగారంపై రూ.600లకు పైగా పెరిగింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర ప్రస్తుతం రూ.1,38,350గా ఉండగా ఉదయం 6 గంటలకు ఈ ధర రూ.1,37,740 వద్ద స్థరపడింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, ఆర్థిక రాజధాని ముంబై, బెంగళూరు, కేరళ, పూణెలోనూ 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,50,930గా ఉండగా 22 క్యారెట్ల ధర రూ.1,38,350వద్ద కొనసాగుతుంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర ప్రస్తుతం రూ.1,51,080గా ఉండగా ఉదయం 6గంటలకు ఈ ధర రూ.1,50,420 వద్ద స్థరపడింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,35,500లు గా ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,51,630గా ఉండగా 22 క్యారెట్ల ధర రూ.1,38,999 గా ఉందిఇక వెండి విషయానికి వస్తే, హైదరాబాద్‌లో ఇవాళ ఉదయం 6గంటలకు కేజీ వెండి ధర రూ. రూ.2,64,900 లు ఉండగా దీనిపై 100 రూపాయలు తగ్గి ఉదయం 10 గంటలకు కేజీ బంగారం ధర రూ. రూ.2,64,900 వద్ద స్థిరపడింది. కానీ దేశీయ మార్కెట్‌లో మాత్రం వెండి ధర భారీగా తగ్గింది. దేశీయ మార్కెట్‌లో ఉదయం రూ.2,60,000 ఉన్న కేజీ వెండి ధర 4 గంటల్లోనే రూ.5వేలు తగ్గి ప్రస్తుతం రూ.2,55,000 వద్ద ట్రేడవుతుంది.

## ఎయిర్‌టెల్‌కు పెరిగిన కస్టమర్లు

**న్యూఢిల్లీ,**
టెలికాం యూజర్లు మరింత పెరిగారు. ఈ ఏడాది తొలి నెలలో భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లోకి 44 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు జత కాగా, రిలయన్స్ జియో పరిధిలోకి 24.37 లక్షల మంది చేరినట్టు టెలికాం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. దీంతో దేశీయ టెలికాం దిగ్గజం జియో మొత్తం వైర్‌లైస్ సబ్‌స్క్రైబర్లు 49.14 కోట్లకు చేరారు. అలాగే భారతీ ఎయిర్‌టెల్ కస్టమర్లు కూడా 46.77 కోట్లకు చేరుకున్నారు. మరోవైపు, వొడాఫోన్ ఐడియా మరో 4.11 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. దీంతో కంపెనీ వైర్‌లెస్ కస్టమర్లు 19.9 కోట్లకు చేరారు. అలాగే బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్లు 105.27 కోట్లకు చేరుకున్నారు.




# స్పోర్ట్స్


## మూడో టీ20లో దక్షిణాఫ్రికాపై
# 8 వికెట్ల తేడాతో కివీస్ గెలుపు



**ఆక్లాండ్:**
దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్ లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆక్లాండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 136 రన్స్ మాత్రమే చేసింది. ఆ తర్వాత స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన కివీస్ కేవలం 16.2 ఓవర్లలో టార్గెట్‌ను అందుకున్నది. కివీస్ ఓపెనర్ టామ్ లాథమ్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతను 63 రన్స్ చేశాడు. తొలి వికెట్‌కు డేవాన్ కాన్వేతో కలిసి 96 పరుగులు జోడించారు. కాన్వే 39 పరుగులు చేయగా, లాథమ్ టీ20ల్లో నాలుగవ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మరో 22 బంతులు మిగిలి ఉండగానే కివీస్ విజయాన్ని అందుకున్నది. దీంతో అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో కివీస్ 2-1 తేడాతో ఆధిక్యాన్ని సాధించింది. కివీస్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ అత్యద్భుతంగా బౌలింగ్ చేశాడు. చాలా కట్టుదిట్టంగా అతను బౌలింగ్ చేసి 4 ఓవర్లలో ఒక వికెట్ తీసి కేవలం 9 రన్స్ మాత్రమే ఇచ్చాడు. బెస్ట్ బౌలింగ్ చేసిన ఫెర్గూసన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## 2027 ప్రపంచకప్‌నకు బీసీసీఐ భారీ ప్రణాళికలు

**జట్టు ఎంపిక, ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఐపీఎల్ ప్రదర్శనపై నిఘా**
**20 మందితో జాబితా సిద్ధంచేసిన బీసీసీఐ అధికారులు**



2027 వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా ఏడాదిపైగానే సమయం ఉన్నప్పటికీ, బీసీసీఐ ముందుగానే జట్టు రూపకల్పనపై దృష్టి పెట్టింది. గత ఐసీసీ టోర్నీల్లో విజయాలు సాధించిన భారత జట్టు, ఈసారి కూడా ట్రోఫీపై కన్నేసింది. ఇటీవల భారత వన్డే, టెస్ట్ జట్లకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. అయితే అతని కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓటమి ఎదురవడం బీసీసీఐ ఆలోచనలను ప్రభావితం చేసింది. బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఐపీఎల్ 2026 మ్యాచ్‌లను జాగ్రత్తగా పరిశీలించనుంది. ప్రతి సెలెక్టర్ వారానికి కనీసం ఒక మ్యాచ్‌ను ప్రత్యక్షంగా లేదా టీవీ ద్వారా వీక్షిస్తూ ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఈ కమిటీ వరల్డ్ కప్‌నకు సరైన జట్టును ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. వరల్డ్ కప్ కోసం బీసీసీఐ సుమారు 20 మంది ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేయాలని భావిస్తోంది. ఇందులో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ప్రధానంగా ఉంటారు. కొత్త ఆటగాళ్లను ఎక్కువగా ప్రయోగించకుండా, స్థిరమైన జట్టుతో ముందుకు వెళ్లాలనే ఆలోచన ఉంది. టెస్ట్ క్రికెట్‌లో ప్రయోగాలకు బీసీసీఐ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లు ప్రధాన ఎంపికగా కొనసాగనున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌లో కూడా వీరే కీలకంగా ఉండనున్నారు. టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నారు. ఇటీవలి సిరీస్‌ల్లో వీరి ప్రదర్శన స్థిరంగా ఉండటం గమనార్హం. అయితే ప్రతి మ్యాచ్ వీరి కెరీర్‌కు కీలకంగా మారుతోంది. వరల్డ్ కప్ జట్టులో వీరికి స్థానం దక్కుతుందా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. భారత జట్టు ఈ ఏడాది జూన్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో ఒక టెస్ట్, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్ కూడా వరల్డ్ కప్ జట్టు ఎంపికపై ప్రభావం చూపే అవకాశం ఉంది. బీసీసీఐ ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేస్తుండటం భారత జట్టు సీరియస్‌నెస్‌ను చూపిస్తోంది. అనుభవం, యువత కలయికతో 2027 వరల్డ్ కప్‌కు బలమైన జట్టు సిద్ధం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## హర్షిత్ రాణా ఔట్..
## కొత్త బౌలర్ కోసం కేకేఆర్ అన్వేషణ !



**కోల్‌కతా**
ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు సమయం దగ్గరపడుతోంది. ఆ మెగా టీ20 టోర్నీ కోసం అన్ని జట్లు ప్రిపేరవుతున్నాయి. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్(ఖఖ=)కు భారీ జలక్ తగిలింది. పేస్ బౌలర్ హర్షిత్ రాణా.. ఈసారి ఐపీఎల్‌లో ఆడేది డౌట్‌గా ఉన్నది. హర్షిత్ కుడి కాలు మోకాలికి ఇటీవల సర్జరీ జరిగిన విషయం తెలిసిందే. దీంతో అతని స్థానంలో మరో కొత్త బౌలర్‌ను సెలెక్ట్ చేసేందుకు కేకేఆర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మార్చి 29వ తేదీన ముంబై ఇండియన్స్‌తో కేకేఆర్ తొలి మ్యాచ్ ఆడాల్సి ఉన్నది. హర్షిత్ రాణా స్థానంలో కొత్త బౌలర్‌ను తీసుకునేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇవాళ కోచ్ అభిషేక్ నాయర్ తెలిపారు. ఇటీవల టీ20 వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా మోకాలికి గాయమైంది. దీంతో అతను సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం బెంగుళూరులోని బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్ పొందుతున్నాడు. అయితే కేకేఆర్ జట్టుతో అతను ఎప్పుడు కలుస్తాడో ఇప్పుడే చెప్పలేమని కోచ్ పేర్కొన్నారు. గడిచిన కొన్ని సీజన్లలో అతను కీలక ఆటగాడిగా ఎదిగాడని, హర్షిత్ రాణా లేకపోవడం పెద్ద లోటే అని, అతన్ని రీప్లేస్ చేయడం కూడా కష్టమైన పని అని నాయర్ మీడియాతో పేర్కొన్నారు. కొన్ని రోజుల నుంచి కొత్త బౌలర్లను పరిశీలిస్తున్నామని, హర్షిత్ రీప్లేస్‌మెంట్‌పై త్వరలో నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు.



# దురంధర్ –2కు మంచి రెస్పాన్స్


దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.



## హాట్ హాట్‌గా జబర్దస్త్ వర్ష..

# ఉస్తాద్ భగ్ సింగ్ హిట్ టాక్

## దర్శకుడు హరీష్ శంకర్ ఆనందం





ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా బాగుందన్న అభిప్రాయం రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని దర్శకుడు హరీష్‌శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో... పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఉగాది సందర్భంగా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ అభిమానులు ఫోన్ చేసి 'అన్నా సినిమా చాలా బాగుంది' అంటున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా సినిమాని మలిచాం. తొలి రోజు నుంచీ ఓ కమర్షియల్ సినిమా తీస్తున్నానని, ఒకప్పటిలా హుషారైన పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని చెబుతూ వచ్చా. సినిమా చూసినవాళ్లు ఈ సినిమాలో ఇన్ని అంశాలు ఉన్నాయని మాకు తెలియదంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులోని ప్రతి పాత్ర బాగా పండింది. అందరికృషితోనే ఇంత మంచి సినిమా చేయగలిగాం అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ థియేటర్ల దగ్గర పండగ వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అమెరికా అనే తేడా లేకుండా అన్ని చోట్లా ప్రేక్షకులు సినిమాని ఆస్వాదిస్తున్నారు. మేం ఊహించిన దానికంటే మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ వన్ మేన్ షో ఇది. హరీశ్‌శంకర్ ఎంతో బాధ్యతగా 'గబ్బర్‌సింగ్' సినిమాని మించేలా తెరకెక్కించారు. కచ్చితంగా భారీ వసూళ్లు సాధిస్తుందీ చిత్రం' అన్నారు. నిర్మాత రవిశంకర్.వై మాట్లాడుతూ 'పెద్ద హీరో నుంచి వాణిజ్య ప్రధానమైన సినిమా వచ్చి చాలా కాలమైంది. ఇందులో కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలూ ఉన్నాయి. మాకు ఎప్పటికి గుర్తుండిపోయే ఈ సినిమా విజయంపై మేం సంతోషంగా ఉన్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో కళా దర్శకుడు ఆనంద్‌సాయి, గీత రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు.



# సర్కే చునార్ తేరి సర్కే పాట వివాదం

## –నోరా ఫతేహీపై ముస్లిం సంస్థ ఫత్వా జారీ




కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహి ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు. తనకు కన్నడ భాష తెలియదని, మేకర్స్ చెప్పిన అనువాదం అప్పట్లో అభ్యంతరకరంగా అనిపించలేదని ఆమె వివరణ ఇచ్చారు. ధ్రువ సర్జా హీరోగా, ప్రేమ్ దర్శకత్వంలో 1970ల నాటి బెంగళూరు నేపథ్యంతో తెరకెక్కిన 'కేడీ: ద డెవిల్' చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.

# అది బ్రేకింగ్ న్యూస్ కాదు!



అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ఓ వ్యాపారవేత్తతో పెళ్లిపీటలెక్కబోతున్నదని గత కొన్ని రోజులుగా సోషల్‌మీడియాలో వార్తలొస్తున్నాయి. తాజాగా వీటిని ఆమె వ్యక్తిగత టీమ్ ఖండించింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఒకరి వ్యక్తిగత జీవితం గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించింది.'అనుష్క శెట్టి వయసుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వార్తల్ని ప్రచారం చేస్తున్నారు. మరి హీరోల వయసు విషయంలో మీలో ఆ ఉత్సాహం ఎందుకు కనిపించడం లేదు?' అని ప్రశ్నించింది. 'తన వ్యక్తిగత జీవితం విషయంలో అనుష్క గోప్యతను పాటిస్తుంది. పెళ్లి అనేది వ్యక్తిగత విషయం. అది బ్రేకింగ్ న్యూస్ ఎంత మాత్రం కాదు. వార్తల్ని ప్రచురించే ముందు నిజానిజాలేమిటో తెలుసుకోం డి' అంటూ అనుష్క టీమ్ పేర్కొన్నది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com